ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతున్న స్వాగత్ యూత్ అసోసియేషన్ సభ్యులు

కబడ్డీ టోర్నమెంట్స్‌కు సహకరించాలి

ఎమ్మెల్యే కడియంను కోరిన పోగుల సారంగపాణి

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 17 : జనవరిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్స్‌కు సహకరించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని క్రీడాకారులు కోరారు. కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆధ్వర్యంలో స్వాగత్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం హనుమకొండలోని ఆయన నివాసంలో కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేగా గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. జనవరి 12నుంచి 14వరకు చాగల్లులో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్స్‌కు సహకరించాలని ఈ సందర్భంగా కడియం శ్రీహరిని వారు కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు సారంగపాణి తెలిపారు. కడియం శ్రీహరిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ ఆకుల నర్సయ్య, కడియం యువసేన మండల నాయకుడు సంపత్‌రాజ్, స్వాగత్ అసోసియేషన్ అధ్యక్షుడు కూన రాజు, ఉపాధ్యక్షుడు బూర్ల రమేశ్, ప్రధాన కార్యదర్శి వేళల శ్రీకాంత్, కోశాధికారి అన్నెపు అనిల్, చింతకింది సుధాకర్, కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు అన్నెపు కుమార్, కనకం అశోక్, కూన రమేశ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీని ఆదరించి ఎనిమిది మంది ఎమ్మెల్యేను గెలిపించిన ఓటర్లకు, అదేవిధంగా జనగామ నియోజకవర్గంలో పార్టీకి మద్దతు పలికిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి, ప్రభుత్వానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వంద రోజుల్లో నెరవేర్చాలన్నారు. రెండు హామీలు నెరవేర్చామని చెప్పడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా బస్సులో ఉచిత ప్రయాణం మాత్రమే అమలు చేశారన్నారు. మిగిలిన ప్రతి మహిళకు నెలకు రూ.2500, రూ.500లకే గ్యాస్ బండ అందిస్తే రెండు పథకాలు అమలు చేసినట్లు అవుతుందని అన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బీరప్ప

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ఎంపీ ఎన్నికల్లో 400స్థానాల్లో గెలుపొంది తిరిగి దేశంలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. అయోధ్యలో భవ్యరామమందిరం ప్రారంభోత్సవానికి భక్తులు వేలాదిగా తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సద్ది సోమిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేశ్, రాష్ట్ర నాయకులు దొంతుల చంద్రమౌళి, బంగారు మహేశ్, నవీన్, అప్జల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

బచ్చన్నపేటలో వైద్య శిబిరం

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : మండల కేంద్రంలో ఆదివారం సీఎస్‌సీ హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో రెండు వందల మందికి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రామంచ సుమన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ముఖానికి విధిగా మాస్క్‌లు ధరించాలని తెలిపారు. సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీసీ ఆఫ్రోజ్, సీఎస్‌సీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : కొడవటూరు గ్రామ పంచాయతీ వద్ద వికాసిత భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం బచ్చన్నపేట సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత్ సంకల్పయాత్ర ఆవశ్యకతను వారు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగం సతీశ్‌రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, డాక్టర్ ఝాన్సీ, ఏఈవో అజయ్, పంచాయతీ కార్యదర్శి రూపాచైతన్య, ఏఎన్‌ఎం సునంద, వీవోఏ శోభ, వాణి, ఆశ అనిత, అనూష పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ఆటో యూనియన్ మండల అధ్యక్షుడిగా మధు

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబర్ 17 : స్టేషన్‌ఘన్‌పూర్ ఆటో యూనియన్ మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఆటో డ్రైవర్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా గుర్రం మధు, ఉపాధ్యక్షుడిగా సింగపురం జోజి, ప్రధాన కార్యదర్శిగా నీల మొగిలి, కార్యదర్శిగా గజవెల్లి దయాకర్, సహాయకార్యదర్శిగా వీ శ్రీనివాస్, కోశాధికారిగా బాస్కుల సమ్మయ్య, ముఖ్య సలహాదారులుగా రాజారపు జయపాల్, ఎండీ అన్వర్, చింత యాదగిరి, చింత ప్రవీణ్‌కుమార్, నీల రవి, ఇప్పగూడం అశోక్, సహాయ సలహాదారులుగా గాదె అనిల్, గుండె మహేందర్, మునిగల లక్ష్మీనారాయణ, కేశెట్టి గణేశ్, గుర్రం కిషన్, పారునంది భిక్షపతి, గాదె అఖిల్ ఎన్నికయ్యారు.

మండల నూతన అధ్యక్షుడు గుర్రం మధు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు తోటి ఆటో డ్రైవర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఎన్నికైన ఆటో యూనియన్ నూతన కమిటీ

ఘనంగా పింఛన్‌దారుల దినోత్సవం

వేడుకల్లో మాట్లాడుతున్న అంబటి రాజయ్య

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 'పింఛన్‌దారుల దినోత్సవం' వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రాజేశ్ చంద్ర హాజరై 18మంది పింఛనుదారులను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రోజు రామస్వామి, అంబటి రాజయ్య, రామచంద్రం, కోశాధికారి సంపత్ కుమార్, ఉపాధ్యక్షుడు మర్రి జనార్దన్‌రెడ్డి, గాదె క్యాథరిన్, లక్ష్మయ్య, భుజంగరెడ్డి, మంజుల, రామస్వామి, అవినాశ్, హరీశ్ పాల్గొన్నారు.

బండనాగారంలో అయోధ్య అక్షింతలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

అయోధ్య రామమందిరం అక్షింతల ఊరేగింపు

బచ్చన్నపేట, డిసెంబర్ 17 : అయోధ్య రామమందిరం నుంచి గ్రామాలకు వచ్చిన పసుపు, కుంకుమ, అక్షింతలను ఆదివారం సాయంత్రం మండలంలోని బండనాగారంలో ఊరేగించారు. గ్రామానికి చెందిన ఆలయ అర్చకుడు జంగిలి ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తులు, దాతలు అయోధ్య రామమందిరానికి గతంలో తమవంతుగా చందాలు అందించారు. ఈ క్రమంలో దాతలకు అందించేందుకు అయోధ్య నుంచి అక్షింతలు జిల్లా కేంద్రానికి రాగా అక్కడి నుంచి గ్రామానికి తీసుకువచ్చినట్లు ఆంజనేయులు తెలిపారు. అక్షింతలకు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వాడవాడలా ఊరేగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారన్నారు. అక్షింతలను ఊరేగించాక, రామలింగేశ్వరస్వామి ఆలయంలో భద్ర పరిచినట్లు ఆయన వెల్లడించారు. అనంతరం దాతలకు పంపిణీ చేస్తామని ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు ఇజ్జగిరి రాములు, నారాయణ, కిష్టయ్య, నర్సిరెడ్డి, మల్లారెడ్డి, రామకృష్ణ, ధర్మయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే 'పల్లా'

జనగామ చౌరస్తా, డిసెంబర్ 17 : జనగామ పట్టణ కేంద్రంలో ఆదివారం ఇండియన్ ఓవెన్ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ వ్యాపారంలో రాణించడానికి మంచి రుచి, శుచితోపాటు నాణ్యమైన వంటకాలను వినియోగదారులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ పీ సుగుణాకర్‌రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, వాంకుడోత్ అనిత, ముస్త్యాల దయాకర్, మార్కెట్ డైరెక్టర్ సేవెల్లి మధుసూదన్, తిప్పారపు విజయ్, ఉల్లెంగుల సందీప్ పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వ తీరుతో పెరిగిన ధరలు

పాలకుర్తి, డిసెంబర్ 17 : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు మరింత తీవ్రమై ధరలు ఆకాశాన్ని అంటాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలు బలవంతంగా రుద్దే ప్రయత్నం చేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం పార్టీ నిరంతరం పోరాటం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే కడియం హాజరు

చిల్పూరు, డిసెంబర్ 17 : శ్రీపతిపల్లిలో ఆదివారం నిర్వహించిన దుర్గమ్మ ఉత్సవాలకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం సర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యూషామనోజ్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండి నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఐఏఎస్ అకాడమీ చైర్మన్ పొగాకు విష్ణువర్ధన్ గౌడ్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మారబోయిన ఐలమ్మాఎల్లయ్య, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రంగు రమేశ్, మార్కెట్ మాజీ డైరెక్టర్లు రంగు హరీశ్, రాజన్ బాబు, సర్పంచులు ఏదునూరి రవీందర్, లోడెం రజితారవీందర్, మాజీ సర్పంచ్‌లు కొయ్యడ రాందాసు, వెలిశాల కనుకయ్య, నాయకులు బాలరాజు, ఎండీ షకీల్, పొన్నం శ్రీనివాస్, నాగభూషణ్, ఎల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి